
# ఆదామువలె మనమందరమూ పాపం చేశాం

## మన పాపం మనలో అపరాధ భావన కలిగించింది, అవమానాన్ని తెచ్చింది, బంధకాలలో నిర్బంధించింది

పిల్లలకు బోధించేవారు S4b అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "ప్రభువైన యేసూ మా పాపంవల్ల కలిగే పరిణామాల నుండి మమ్మల్ని తప్పించడానికి నీవు మరణించావు. మా పాప స్వభావాన్ని ఎదుర్కోవడానికి మరియు పాపం మీద నీవు సాధించిన విజయాన్ని మా జీవితాలకు ఆలంబనగా చేసుకొని జీవించడానికి, దయచేసి మాకు సహాయం చేయి. ఆమెన్!"

**1. మీ సహవాసంలోని సభ్యులు తమ పాపస్వభావంతో పోరాడి తగిన విధంగా దానితో వ్యవహరించడానికి మీరు సహాయపడగలుగునట్లు ప్రార్థనతోనూ దేవుని వాక్యంతోనూ మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకొండి.**



ప్రతి మనిషి పాపంలోనే జన్మించాడనీ, అందరూ పాపులేనని మనలో ప్రతిఒక్కరం పాపంచేస్తామనీ దేవుని వాక్యం బోధిస్తుంది. (1 యోహాను 1:8–10)

**ఆదికాండం 3:1–9లో** పాపం ఏ విధంగా ఆవిర్భవించిందో తెలుసుకొండి :

- మొదటి మానవులకు అపవాది ఏ అబద్ధం చెప్పాడు? *(4,5 వచనాలు)*
- అపవాదికి దేవుడు ఏ శిక్ష విధించాడు? *(13–15 వచనాలు)*
- మన ఆది మానవులకు దేవుడు ఏ శిక్ష విధించాడు? *(16–19 వచనాలు)*

**కీర్తన 57:1–5లో** రాజైన దావీదు తన పాపం గూర్చి ఏమన్నాడో కనుక్కోండి.

- తన అవసరత ఏమిటని అతడు గర్తించాడు? *(1, 2 వచనాలు)*
- తన పాపాలను గూర్చి అతడేమన్నాడు? *(3వ వచనము)*
- అతడు ఎవరికి వ్యతిరేకంగా పాపం చేశానని అన్నాడు? *(4వ వచనము)*
- అతడు ఎప్పుడు పాపిగా మారాడు? *(5–7వ వచనములు)*

**హెబ్రీ 12:1–4లో** మన పాపం ఎంత ప్రమాదకరమైందో చూడండి.

- విశ్వాసులమైన మనం పాపం చేయడానికి ఎంత అవకాశముంది? *(1వ వచనము)*
- మన పాపులను బట్టి యేసు సిలువ మీద ఏం భరించాడు? *(2వ వచనం)*
- ఇతరుల పాపముల వలన మనకు ఏమి జరుగును? *(3వ వచనం)*
- మనమెందుకు కొన్ని సార్లు పాపానికి లొంగిపోతాం? *(4వ వచనం)*



మన పాపం మూడు భయంకరమైన ఫలితాలనిస్తుంది : అపరాధభావన, అవమానం, బంధకం లేదా బానిసత్వం.

**1. అపరాధ భావం :** మనం దేవుని ముందు దోషులం, అపరాధులం.

- న్యాయస్థానంలో తీర్పుకులోనై న్యాయమూర్తిచేత శిక్షవిధించబడిన నేరస్థులవలె మన మందరం దేవుని ముందు మన పాపాలకు లెక్క అప్పచెప్పవల్సిన వారం.

- అదృష్టవశాత్తు క్రీస్తు మన పాపాలను మోసుకొనిపోయి సిలువమీద మనకు బదులుగా మనస్థానంలో మరణించాడు. అందువల్ల యేసునందు విశ్వాసముంచిన వారందరి పాపాలన్నింటిని దేవుడు క్షమిస్తాడు.

**2. అవమానం :** మనం దేవుని ముందు సిగ్గుతో అవమానంతో తలదించుకోవాలి.

- ఏదైనా అవమానకరమైన పనిచేస్తూ దొరికిపోయిన వ్యక్తివలె అంతిమ తీర్పు జరిగిన రోజున దేవుడు అందరి పాపాలను బట్టబయలు చేసినప్పుడు, మానవులందరూ గొప్ప అవమానంతో సిగ్గుతో కృంగిపోవల్సినవారే.
- కానీ-దేవునికి వందనాలు-యేసుక్రీస్తు మన స్థానంలో అందరి ముందు బహిరంగంగా అవమానించబడ్డాడు. అందువల్ల ఆయన తిరిగి వచ్చినప్పుడు మనం సిగ్గుపడవల్సిన అవసరంలేదు.

**3. బానిసత్వం :** మనం పాప స్వభావానికీ, పాప కార్యాలకూ బానిసలమైపోతాము.

- ఒక తాగుబోతు మద్యపానానికి బానిసయైపోయి తన అలవాటువల్ల కుటుంబమంతా నాశనమైపోతున్నా తాగడం ఎలా మానలేడో అలాగే మనమందరం మద్యపానం, మత్తుమందు, తాంత్రిక విద్యలు, విగ్రహారాధన, అనైతిక పనులు, అక్రమ సంబంధాలు వంటి పాపకార్యాలను మానలేము.
- కానీ-దేవునికి స్తోత్రాలు. యేసు మన కొరకు సిలువ మీద మరణించినప్పుడు ఆయన సాతాను శక్తిని నాశనంచేసి పాపబంధకాల నుండి మనకు విముక్తి దయచేశాడు.

**2. మీ జతపనివారితో కలిసి రాబోయే వారమంతటి కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

మీ సహవాసంలోని సభ్యులు క్షమాపణను మరియు పాపబంధకముల నుండి విడుదలను పొందవల్సిన అవసరతను గూర్చి చర్చించండి.

- తమ పాపాలను బట్టి ఏ సభ్యులు దేవుని క్షమాపణను పొందవల్సి ఉందో? వెళ్ళి వారిని దర్శించండి. వారు తమ పాపాలను ఒప్పుకొవడానికి సహాయం చేయండి. వారికి ప్రభురాత్రి భోజనంలో పాలు పుచ్చుకొనే అవకాశం కల్పించండి. క్షమాపణ అంటే ఏమిటో వారు గ్రహించేలా వారితో కలిసి ప్రార్థించండి.
- మీ సహవాసంలో తమ పాత జీవిత విధానాన్ని బట్టి ఇంకా సిగ్గుపడుతున్న వారెవరు? వారిని దర్శించి, వారి కొరకు యేసు సిగ్గును, అవమానాన్ని ఎలా భరించాడో వివరించండి. వారు తమ సిగ్గును అవమానాన్ని అధిగమించడానికి సహాయం చేయమని దేవుని ప్రార్థించండి.
- ఏ సభ్యులు చెడు అలవాట్లకు బానిసలుగా ఉన్నారో? వారిని దర్శించి, వారు తమ చెడు అలవాట్లను వదిలేయడానికి సహాయం చేయండి. మీరు వారిని నిరంతరం జాగ్రత్తగా గమనించి తగిన సహాయాన్నందిస్తారన్న నిశ్చయతను వారికి కలిగించండి వారి విడుదల కొరకు ప్రార్థించండి.

సభ్యులందరినీ **1 యోహాను 2:28** కంఠస్థం చేయమని చెప్పండి.

**3. ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమ ప్రణాళిక తయారుచేసుకొండి.**

ఆ॥కా॥ 3వ అధ్యాయం ఆధారంగా ఆదాము, హవ్వల కథను, వారి పతనాన్ని నాటికగా ప్రదర్శించండి పాఠం మొదటి భాగంలోని ప్రశ్నలడగండి.

తన పాపం గూర్చి దావీదు ఏమన్నాడో వివరించి, ఆ భాగంలోని ప్రశ్నలడగండి.

ఈ పాఠం మొదటి భాగంలో పేర్కొనబడిన వాక్య భాగాలలోని అంటే రోమా 3:19-23, 1 యోహాను 5:16-19 మరియు హెబ్రీ 18:1-4లోని సత్యాలను వివరించండి మరియు వాటికి సంబంధించి ఇవ్వబడిన ప్రశ్నలడగండి.

ఈ మధ్యకాలంలో చెడు అలవాట్ల నుండి లేదా అపవిత్రాత్మల నుండి విడుదల పొందిన విశ్వాసులు సాక్ష్యం చెప్పేలా చూడండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను మరియు ఇతర అంశాలను ప్రదర్శించాలి.

**అపో.కా. 19:11–20** చదవండి లేదా నాటికగా ప్రదర్శించండి. తర్వాత ప్రజలు తమ పాపాలను ఎలా ఒప్పుకొన్నారో మరియు మంత్రతంత్రాల బంధకాల నుండి ఎలావిడుదల పొందారో వివరించండి. అందువల్ల వారు పాపక్షమాపణ పొందారు. సిగ్గును అవమానాన్ని అధిగమించారు. అపవిత్రాత్మ బంధకాల నుండి విడుదల పొందారు.

ప్రభురాత్రి భోజనం పరిచయం చేయడానికి ఆదికాండం 3:6–10 మరియు 21వ వచనం చదవండి. ఆదాము హవ్వలు తమ సిగ్గును అవమానాన్ని అంజారపు ఆకులతో కప్పుకోవడానికి ప్రయత్నించారని చెప్పండి. కాని దేవుడు వారికి జంతువుల చర్మంతో చొక్కాయిలను చేయించాడు. ఎందుకంటే మన పాపం దేవుని యెదుట కనబడకుండా ఒక నిర్దోష జంతు రక్తం దానిని మరుగుపర్చాలి కాబట్టి. మనందరి పాపాలను మోసుకొనిపోయిన దేవుని గొర్రెపిల్ల అయిన యేసుకు ఈ జంతు బలులు ముంగుర్తుగా ఉన్నాయి.

ఇద్దరు లేదా ముగ్గురు గుంపులుగా ఏర్పడండి. బహిరంగంగా చేసిన పాపాలను ఒప్పుకొని ఒకరినొకరు క్షమాపణ అడిగి ఒకరి కొరకు ఒకరు ప్రార్థించండి.

**కంఠత వాక్యం** యెషయా 1:18.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net